గతి...మిథిల. సదాగతి = వాయువుచేతను, కృత = చేయఁబడిన, ఘన = మేఘములయొక్క, సంగతి = కలయికయొక్క, మిథి = మథనమును, ల = పొందినది, అనఁగన్ = అనవల్లుగా (అనఁగా ఏనుఁగులుండఁగా నీమేఘములేలయని గాలి మేఘముల నెగరగొట్టినదనుట) గరిమ = గొప్పతనమునకు, [అనఁగా నౌన్నత్యమునకు] ఆస్పదమై = స్థానమై, తనరున్ = ఒప్పును.

సీతాపరము — అనుగత...మహిమ అనుగతసదర=అనుసరించిన మంచివస్తువులచే, పర=ఉత్కృష్టమయిన, మహిమ=సామర్థ్యముగల, సదాగతి ..సంగతి సత్=యోగ్యులయొక్క, ఆగతి=వచ్చుటచేతను, కృత=చేయబడిన, ఘన=గొప్పవారియొక్క, సంగతి=కలయికగల, మిథిలయనఁగన్=మిథిలయను పేరుగల, నగరి=పట్టణము, గరిమ=గౌరవమునకు, ఆస్పదమై=స్థానమై, సకల ..ఓఘంబునన్. సకల=సమస్తము లయిన, భవన=గృహముల యొక్క, అగ్ర=ఎదుటను, మహిత=పూజ్యములయిన, గజ=ఏనుఁగులయొక్క ఓఘంబునన్=సమూహముచేత, తనరున్ = ఒప్పును.

సీ. పంకిలగ్నతలేని-పద్మినుల్పిరియునిన,
ఠాంగీకృతినిఁజేయు-నట్టిసతులు।
మధుపానమత్తరూ-పధృతినందనికొమ్మ,
లమలినత్వమువనిగ-పగుసురమః।
లకృతపల్లవతాగ-లగులతకూనలు,
ద్విస్వభావతలేక-వెలయుకన్య।
లినునితేజముగ్రుంగ-నీయనియనసూయ,
లేకకళంకినిగూడ-కెనయుచామ।

గీ. లెంచవిటపాళిసంగతి-యించుకయిన।
లేనికలకంఠులుసురాగ-మానుషక్తి।

నబ్బురంబుగనుబ్బు-గబ్బిగుబ్బలగుబ్బు,
పలుహారములుధార-లలవినలర।
ముందుముందునగచిందు-లందుచందురుకావి,
పావడల్ మణిచాప-భంగినమర।
ప్రత్నరత్నవిచిత్ర-బహుమేఖలాఝుళా,
త్కా-రంబులురుముల-గరిమనొప్ప।

గీ. పెల్లుగలహంసకంబులు-దల్లడిల్ల।
చంచలలుగాకధరణిపై సంచరించు।
మించులనజంచలాక్షులు-మేటిసాధ।
కోటినొప్పుచునుందుర-నీ్వటనెపుడు॥

టీ. గుప్పగుప్పన్=తరుచుతరుచుగా, కప్పులు=వలువులు, అవరించెడి=క్రమ్ముకొట్టి, జడల్=జటలు, మబ్బులభాతిన్=మేఘములవలె, తల్లసిల్లన్=ప్రకాశింపగా, అబ్బురంబుగా=ఆశ్చర్యముగా, ఉబ్బు=పొంగుచుట్టి, గబ్బి=పెద్దవియగు, గుబ్బల=స్తనములయందు, గుబ్బు=కదలుచుండెడు, పలు=విస్తారములగు, హారములు=ముత్తెపుసరులు, ధారలలవిన్=వర్షధారలవలె, అలరన్=ఒప్పగా, ముందుముందుగన్=ఎదుటయెదుటగా, చిందులు=కూలడములను, అందు=పొందుచుట్టి, చందురుకావి=తెల్లయెఱుపుగల, పావడల్=పావడాలు, మణిచాపభంగిన్=ఇంద్రధనుస్సువలె, అమరన్=ఒప్పగా. ప్రత్న=ప్రశస్తములయిన, రత్న=మణులచేత, విచిత్ర=చిత్రములగు, బహు=విస్తారములగు, మేఖలా=మొలనూళ్ళయొక్క, ఝుళాత్కారంబులు=ఝల్లుమను ధ్వనులు, ఉరుములగరిమన్=గర్జితములయొక్క అతిశయముచేత, ఒప్పన్=ప్రకాశించుచుండగా పెల్లుగల=అతిశయముగల, హంసకంబులు=కాలిఅందియములనెడు, [illegible] తల్లడిల్లన్=తొట్రుపడగా, చంచలలుగాక=కదలనివిగానుండి, ధరణిపైన్=భూమియందుని, సంచరించుచు=తిరుగునట్టి, మించులనన్=మె

రుపులనునట్లుగా- చంచలాక్షులు=స్త్రీలు- అవ్వీటన్=ఆపట్టణమునందు, ఎ
పుడున్=నిత్యమును- మేటి=శ్రేష్ఠమగు సౌధకోటిన్=చాలా మేడలయం
దు లేక మేడచివరయందు ఒప్పుచుందురు=ప్రకాశించుచుందురు.

క. మహీభృత్పతి యేలుఁబురిన్।
మహిమోన్నతిజనకుఁడాగ-మస్థగితాంచ।
ద్బహులహరిభక్తియోగా।
వహితమహాశ్రీధిమహిమవంతుఁడనంగన్॥

టీ— మహిమోన్నతి జనకుఁడు- మహిమ=సామర్థ్యముయొక్క- ఉ
న్నతి =ఔన్నత్యమునకు- జనకుఁడు = పుట్టించునట్టి, హిమవంతుఁడనం
గన్ =హిమవంతుఁడనునట్టి, మహీభృత్పతి=పర్వతరాజు - అగమ... ..
శ్రీధిమన్- అగమ=వృక్షసమూహముచేత- స్థగిత=కప్పబడి, అంచత్=
ప్రకాశించుచున్న- బహుల=విస్తారములగు- లహరి= ప్రవాహములయొక్క-
భక్తి =రచనలయొక్క- యోగ= సంబంధమందు - ఆవహిత = ఆకరరూ
కమయిన-మహాత్ = గొప్పదైన- శ్రీధిన్ = వహించుటచేత- పురిన్ =
పట్టణమును- ఏలున్ = పరిపాలించును

టీక. మహిమోన్నతి-మహిమ=సామర్థ్యముయొక్క, ఉన్నతి=ఔన్న
త్యముగల, జనకుడు=జనకుడనే పేరుగల, మహీభృత్పతి=రాజశ్రేష్ఠుడు
అగమ...వంతుడు, అగమ=శాస్త్రములచేత, స్థగిత=వ్యాప్తమయి, అం
చత్=ఒప్పుచున్న. బహుల=విస్తారములగు, హరిభక్తి=విష్ణుసేవయందును, యో
గ=అష్టాంగయోగములయందును, ఆవహిత=ఆకరరూపమయిన. మహత్
గొప్పదియగు, శ్రీధి=వేర్పుయొక్క, మహిమవంతుడు=మహాత్మ్యముగల
వాడు, అనగన్=అనునట్లుగా పురి నేలున్.

ఉ. చల్లనివాఁడుపాదములచాయలఁజేరినవెల్లవారికిన్।
గొల్లబుగాఁగనూర్తికలు-గొబ్బునహాంసకకంకణంబులున్।

యౌవనౌన్నత్యమును, తగు = ఒప్పునట్టి, సత్యధృతి = నిజమైన ధైర్యముకలది, నాఁగ = అనఁగా, మహితన్ = పూజ్యురాలయిన, మేనన్ = మేనయనుపేరుగల. ముగుదను = స్త్రీని, కృతియై = నేర్పరియై, వరియించెన్ = వివాహమాడెను

సీత. అతఁడు = ఆజనకుఁడు, మేనన్ = శరీరమందు, సుమేరుజహేమద్యుతి, సుమేరుజ = మేరుపర్వతమందుఁబుట్టిన, హేమ = బంగారముయొక్క, ద్యుతి = కాంతి, సత్యధృతినామమహితన్ = సత్యధృతినామ = సత్యధృతియను పేరుచేత, మహితన్ = ఒప్పుదానిని, శేషము సమానము.

సీ. మగరాలసిగరాల-జిగిలీలఁదగుమేలు,
ధనదసౌధములొక్క-దారి వెలుఁగ।
పగడంబులుంగడుఁబ్రా-సఁగుడంబరమురంగ,
యువతిశాలలయొక్క-వైహారమీర।
పెలమిత్తెముల మొత్త-ములపొత్తుదళుక్కొత్తు,
గాంధర్వశాలలొ-క్కటఁజెలంగ!
నును కెంపుగల కెంపు-లనువీరువిద్యార్థ,
రాగారపంరమొ-క్కనిని నిలువ।
గీ. విప్పగిదిసర్వసంపద-లింపునింప।
సతినినగరుచిరస్ఫూర్తి-నభినుతింప।
నలపగాదీధణిమ్రోయు-చిలువకైన।
నలువకైననుబలుకుల-చెలువకైన॥

టీ॥ మగరాలసిగరాల = శ్రేష్ఠరత్నములయొక్క, జిగి = కాంతియొక్క, లీలన్ = విలాసముచేత, తగు = ఒప్పునట్టి, ధనదసౌధములు = కుబేరుని మేడలు,

డెక్కు-పెక్కు-పెక్కు-డెక్కు-ల. నోళ్ళ-ఒక్క-చిక్కు-టిల్లగ. అగమాంత...ల్లాసంబునన్, అగమాంత=ఉపనిషత్తులచేతనైన, సంశీతి=ఎక్కువైన, సౌభాగ్యమను, మనోవికాసమునను సౌశల్యముచేత, సహపాదిత=పొందఁబడిన, వాసనా=సంసారముయొక్క, ఉల్లాసంబునన్=ఆనందముచేత, భాసిల్లుచున్=ప్రకాశించుచు, హరి...పక్షపాతంబునన్, హరి=విష్ణువు యొక్క, తత్త్వ=యాథార్థ్యమందు, పక్షపాతంబునన్=ఆసక్తిచేత, నిరంత...మార్గంబు, నిరంతర=అవకాశములేనట్టుగ, అభ్యస్యమాన=అభ్యసింపఁబడుచున్న, విష్ణు=విష్ణువుయొక్క, పద=పాదములయొక్క, శేషశబ్దముల యొక్క, మార్గంబు=త్రోవకలది, విష్ణుపాదసేవగాని విష్ణునామస్మరణము గాని చేయుచుండెనని తాత్పర్యము, అగు=అయినట్టి, ద్విజవర్గంబు=బ్రాహ్మణసమూహము, రసా...ప్రచారంబునన్, రస=భక్తిరసముచేతను, అలస=మందములైన. ఆలాప=వాక్యములతోడ, సహిత=కూడుకొనిన, ప్రచారంబునన్=సంచారముచేత, పిపాలింపుమనత్తుకన్ ఫలంబులు=ఆముష్మిక ఫలంబులు, ఒసఁగుచున్=ఇచ్చుచు, ఒక్కతట్టునెట్టుకొనఁగ పసరుపెడలి చనుసమయంబునన్...

శా. చంద్రప్రస్తరసౌధయూథవిహరచ్ఛాతోదరీకచశ్రేణికా|
సాంద్రప్రస్ఫుటకేతకీదళసముంచత్సౌరభాసారవి|
స్ఫ్రుందాన్వదదమిళిందబృందలలనా-సంగీతభంగీఝరీ|
స్యందాద్విదిస్వరబంధుగంధవహడింభంబుల్ మెయిన్ భాసిలన్

టీ. చంద్ర...డింభంబుల్, చంద్రప్రస్తర=చంద్రకాంతమణులయొక్క, సౌధ=మేడలయొక్క, యూథ=సమూహములందు, విహరత్=క్రీడించుచున్న, శాతోదరీ=చిక్కినమధ్యస్థలముగల స్త్రీలయొక్క, కచ=కొండ్రులయొక్క, శ్రేణికా=పఙ్క్తులయందు, సాంద్ర=దట్టమయినట్టియు, ప్రస్ఫుట=వికసించినట్టియు, కేతకీదళ=మొగలిరేకులయొక్క, సముంచత్=ఒప్పుచున్న, సౌరభ=పరిమళముయొక్క, ఆసార=ధారావర్షముచేతను, వి

సాంద్ర=దట్టమైన, ఆనంద=సంతోషముగల, మిళింద=తుమ్మెదలయొక్క, బృంద=సమూహముయొక్క, లలనా=స్త్రీలయొక్క, సంగీత=సంగీతముయొక్క, భంగీ=రచనతోడ, పాళత్=కూడుకొనుచున్న. మంద్రాది=మంద్రము మొదలుగాఁగల, స్వర=స్వరములకు, జంఘస=చట్టములయిన, అనఁగా మంద్రాదిస్వరములతోఁ గూడిన ధ్వనులనుతీసుకొని వచ్చుచున్న వనాంతః గంధవహడింభంబుల్=పిల్లగాలులు, మెయిన్=శరీరమందు, భాసిలన్=ప్రకాశించఁగా.

క. అదిశుభవిభవకరంబని।
మదినెంచుచు నివల నవల-మహీభృత్కులముల్।
పదపదమున గహనశుకీ।
తృములవచోరచనములను-మ్రొక్కులతి సేయున్॥

తా. మహీభృత్కులముల్=పర్వతసమూహములు, శేషము సులభము.
సీత. మహీభృత్కులముల్=రాజసమూహములు.

చ. అటఁజనికాంచెనంబరస-దంబుధిశంబరజాలబింబితో।
త్కటనవరత్నగోపురము-ఖప్రతిలంభకభర్మకుంభికా।
పటలవిలోకనాకలిత-భర్మసరోజకులభ్రమభ్రమ।
త్కుటిలసవిభ్రమభ్రమర-కూటమునిందిరదివ్యవాటమున్॥

టీ. వేమకటివచము నందలి యూర్ధ్వఫర్ధ తిలకుండను పదముపద్యమందలి కారకమైన అమక్రియకు కర్తగాఁబూని వదిమొదలునింతవఱకే కావ్యము. అటన్=అచటికి, చని=వెళ్ళి, అంబర...తోటయు, అంబర=ఆకాశమునందు, సత్=ఉన్నట్టి, అంబుధి=నదియొక్క, శంబర=ఉదకముయొక్క, జాల=సమూహమునందు, బింబిత=ప్రతిబింబించిన, ఉత్కట=అతిశయముగనున్న, నవరత్న=నవరత్నములయొక్క, గోపుర=పెద్దమేడలయొక్క, ముఖ=ద్వారములను. ప్రతిలంభక=పొందిన, భర్మ=బంగారముయొక్క, కుంభికా=కలశ

ణుల్ = కర్పూరములు, వాత్యాహతిన్ = సుడిగాలి తాకుచేత, ఘూర్ణిల్లెన్ = తిరిగెను,

వ. ఇప్పగిది నుప్పుచు నింపుసాధించు నప్పరమయోగ్యావసమున.

టీ॥ స్పష్టము

క. మందసమున్ముఖగర్భము।
నందమ్ముగనమరఁదెలసి-యలసపవనలస।
న్మందిరమునవిల్పిరి మే।
నందనివిదలిర్పనంత-నవలాసకులున్॥

పా॥ అంత = అంతలో, నవలాసకులున్. నవలా = మేనకయొక్క, సకులున్ = చెలికత్తెలును, మందసము న్ముఖగర్భమున్. మందా = మెల్లగా, సము న్ముఖ = ఉజ్జృంభించి, గర్భమున్ = చూలాటను, అందమ్ముగన్ = సొగసుగా అమరల్ = ఒప్పగా, తెలసి = ఎఱిఁగి, మేనన్ = మేనకను, తనివిదలిర్పన్ = తృప్తినొందునట్లుగా, వలసన్మందిరమునన్ = వసమందొప్పుచున్న గృహమందు నిల్పిరి = ఉంచిరి,

టీ॥ అంత = అంతలో, నవలాసకులున్ = నూతనులగు నాట్యము సేయువారు, [అనగా ఆటలాడువారు] ఉత్సవములు జేయువారని యర్థము, మందసమున్ = పెట్టెను, ముఖగర్భమున్ = ఎదుటిభాగమును లోభాగమును, అందమ్ముగనమరన్ = సొగసుగా నొప్పఁగా, తెలసి, ఎఱిఁగి, మేనన్ = శరీరమందు, తనివిదలిర్పన్ = తృప్తినొందునట్లు, అలసపవనలసన్మందిరమునన్ ఆయుజ్ఞసంబంధియగు ప్రకాశించుచున్న యింటియందు, నిల్పిరి = ఉంచిరి.

క. మందసముదీయమానా।
నందంబులుపొంగిపొరల-నవలాలితని।
ష్పందమతులునుమహీభృ।
త్సందేశకరుల్బొసంగ-సవరించునెడన్॥

ణిగాఁ జొత్రనయందు. తరుణి=అచిన్నది, చకచాక్యక్=వెళ్ళునపుడు, చిను
వునక్=స్నేహముచేత, నవచంద్రికయనుసఖి=నవచంద్రికయను పేరుగలచె
లికత్తె, ఇట్లనియెక్=ఈప్రకారము జెప్పెను.

చ జలజలరాలుపూలలర-సాలరసాలరసాజరాజిలోఁ।
పలుఁదగుకోకిలచ్ఛటల-పాటలపాటలపావనామృతోఁ।
జ్జ్వలతఁదలిర్పనేర్పుఁగల-వాకలవాకలవాణియోరనీ।
వలరులతావినేలనవ-లానవలానవలాఘవంబునన్॥

టీ. జలజలరాలు=జల్లునరాలునట్టి, పూలలరక్=పువ్వులువికసించఁగా
సాల...లోపలక్ — సాల=మద్దులు, రసాల=తీయమామిళ్ళు అవ్వట్టి, రసా
జ=వృక్షములయొక్క, రాజిలోపలక్=పఙ్క్తిలో, తగు=అమరిన, కోకిలచ్ఛ
టల=కోయిలగుంపులయొక్క, పాటలక్=గానములను. పాటల...జ్వల
త — పాటల=కలిగొట్టుచెట్లయొక్క, పావన=నిర్మలమయిన, అమృత=మక
రందమువలె, ఉజ్జ్వలత=ప్రకాశము, తలిర్పక్=ఒప్పునట్లు, నేర్పుఁగల
వా=కళపఁగలవా, కలవాణి=అవ్యక్తమధురవాక్కుగలయోచిన్నదానా,
నీవు — అలరులతావిక్=పువ్వుతీవలగుంపునందు. ఒరఁగలవా=ఒరఁగగల
వా, నవలా=ఓచిన్నదానా, నవలాఘవంబునక్=క్రొత్తయగౌరవముచేత
నవలు=నగలు, ఆననేల=పొందనెందుకు, వలా=(వబలకభేదముచేత)బలా
యనిప్రశంసార్థము. [పువ్వుదీవలచెంత నిలువఁబడినచో నగలుధరించుట
యగౌరవమేకాని పేరులాభములేదనితాత్పర్యము]

చ. కలరవకీరవారకలి-కాకలికాకలికావికారముల్।
తొలఁగకయొప్పుకల్పలత-తోలతతోలతతాఁదరీవనీ।
స్థలిఁగనుఁగొంటెనీవువని-తావనితావనితాపమందకే।
నెలవులుఁజూచుమావరమ-ణీరమణీరమణీయవైఖరుల్॥

నలయునుల్లడపట్టుతే-నలనునావ।
హింపక ల్లాసగృహములా-శింపవలదు॥

టీ॥ గళితమై = జారినదియై, అరవిందమిళితమై = పద్మములయందుఁ గలసినదియై, మకరందము = పూదేనె, వలయన్ = వ్యాపింపఁగా, గిన్నెలన్ = పాత్రములయందు, తేనెలు = మధువులు, వుంచవలదు = ఉంచవక్కఱలేదు, లలితమై = లేఁగినదియై, పవనసంచలితమై = గాలిచేతఁ గదలుచున్నదియై, సుమబృందము = పుష్పసమూహము, ఎలయన్ = కలియఁగా, పూవులపాన్పులు = పుష్పశయ్యలు, వేయవలదు = వేయ్యనక్కఱలేదు, కలితమై = శోభించుచున్నదియై, తరుముఖ = వృక్షములు మొదలగువానివలన, స్ఖలితమై = లోఁగుపడినదియై, విరిధూళి = పూదుమారము, నెరయన్ = ప్రకాశింపఁగా, చౌకపుబుక్క = సొగసైనబుక్కా, నింపవలదు = నింపించనక్కఱలేదు, లలితమై = సుందరమై, పికముఖోజ్జ్వలితమై = కోయిలయొక్క నోటఁ బ్రజ్వరిల్లుచున్నదియై, పంచమస్వరము మించదన్ = పంచమధ్వని యతిశయించఁగా, విపంచిన్ = వీణను, అరయవలదు = చూడనక్కఱలేదు, పల్ల.....ల్లితములు పల్లవిత = పూగుత్తులెత్తిన, వల్లివల్లిమతల్లి = శ్రేష్ఠములగుమల్లితీగెలచేత, వెల్లితములు = అల్లుకొనఁబడిన, పొదలు = పొదరిండ్లు, ఉల్లసిల్లన్ = ప్రకాశించఁగా, సున్నముదలిర్పన్ = సున్నపుపూతలొప్పట్లు, అలరన్ = ప్రకాశించునట్టి, ఉల్లడపట్టు = ఛాదినియగు తెలిపట్టుబట్టయొక్క, కేవలన = ఒప్పిదములను, ఆవహింపన్ = ధరించునట్లుగా, ఉల్లాసగృహములు = క్రీడాగృహములు, ఆశింపవలదు = కోరనక్కఱలేదు.

ఉ॥ బాలరొ యీయమఘ్నాతలను-వర్తక్క వినోదము జూడు చేడియల్
మేలగు తేనెలానిమద-మీలితలోలవిలోచనాంతలై।
వ్రాలుచుఁ జుక్కిటన్నిగులు-వానిసిగాడియుఁగ బూవుపుక్కిటం
దాలుచు తేనెపైపులుమిసెఁ-దానహహా కలికోపక్ష్మిపిచ్ఛే।

మాలిచ్ఛాయలు దీటు రాఁగ వయుచు-న్మాధుర్యధుర్యక్రియా|
లీలన్ మీరలు మన్న సర్వశుభముల్ - దీపించుఁ గాంతామణీ॥

టీ. పాలున్ = క్షీరములును, శక్కెర = పంచదారయును, కూడు = కలియునట్టి, వేడుక = సంతోషము, తలిర్పఁగన్ = ఒప్పఁగా, రత్నకాంతుల్ = రత్నముల కాంతియును, తమిపాలజ్యోత్స్నలు = చంద్రుఁడును వెన్నెలయును, పద్మవాసనలు = పద్మమును బరిమళమును, శ్రీపశ్రీలు = విష్ణువును లక్ష్మియు, చంద్రప్రభామాలిచ్ఛాయలు, చండప్రభామాలి = సూర్యుఁడును, ఛాయలు = ఛాయాదేవియును, దీటు రాఁగన్ = సామ్యము రాఁగా, కలయుచున్ = కూడుచు, మాధుర్యధుర్యక్రియాలీలన్, మాధుర్య = తీపు యొక్క, ధుర్య = భారమును వహించిన క్రియా = వ్యాపారము యొక్క, లీలన్ = విలాసము చేత, మీరలు = మీరు, మన్నన్ = వృద్ధిఁ బొందినచో, కాంతామణీ = స్త్రీశ్రేష్ఠురాలవగునో చిన్నదానా, సర్వశుభముల్ = అన్నిశుభములును, దీపింపన్ = ప్రకాశించును

క. అనిచిలుకపలుకుపలుకులు|
వినివీనులనమృతధార-వెదజల్లితి మే|
ల్పనువుననని పెనుఱెక్కలు|
కొనగోరులనిమిరికొనుచుఁ-గోమలి వేడ్కన్॥

టీ॥ అని = ఈలాగునని, చిలుక = శుకము. పలుకు = చెప్పునట్టి, పలుకులు = మాటలు, విని = ఆకర్ణించి, కోమలి = చిన్నది, మేల్పనువునన్ = మంచి స్నేహము చేత, వీనులన్ = కర్ణములయందు, అమృతధార = అమృత ప్రవాహము, వెదజల్లితి = వ్యాపింపఁజేసితివి, అని = అని, పెనుఱెక్కలు = చిలుకయొక్క పెద్ద ఱెక్కలను, కొనగోరులన్ = నఖాగ్రముల చేత, ముందు పద్యముతో నన్వయము.

ఉ. ఎచ్చటినుండివచ్చియతఁ-డెచ్చటత్రావకనేత్రవృత్తికిన్|
ముచ్చటఁగూర్చెఁ జక్కదన-మున్ ఘనమున్ గినినావెలెవెసీ|

త్సృదిని కలకేకిక = కంఠములుగల కోకిలల పాటలును వాయువృత్తి సికొని రానవి
వినువారు కామపరవశత్వము నొందుచున్నారని తాత్పర్యము) మఱియు...మా
రుతములు — మలయగిరి = మలయపర్వతముయొక్క, చేఖలా = చరులయందలి,
చాయ = ఇంపైన, మారుతములు = వాయువులు, సంచరించెన్ = విసరెను

చ. మలయకటీపటీరతరు-మంజులతాంతతటీనటీకృతి।
స్ఖలదహికన్యకాపటల-కాంతిముఖాంతరతాంతపేటికా।
స్రగలలితవాసనాభరము-గంధరజోభరమున్ ధరించుచున్।
వలదెసగాలి రాఁగఁ జెలు-వల్వడినూర్పుటయొప్పెఁ జిత్రతన్॥

టీ. మలయ. ధరము = మలయ = మలయపర్వతముయొక్క, కటీ = చరుల యందలి. పటీరతరు = మంచిగంధపు చెట్లయొక్క, మంజు = మృదువైన, కటీర = ఇండ్లయొక్క, తటీ = ప్రదేశమందు, నటీకృతి = నటనము చేయుటవలన నైనచేయు టచేత, స్ఖలత్ = తొట్రుపడుచున్న, అహికన్యకా = నాగకన్యకలయొక్క, పటల = సమూహముయొక్క, కాంతి = సుందరములగు, ముఖాంతర = ముఖమధ్యములయందు, తాంత = విస్తారమైన, పేటికా = తెట్టెలయొక్క, స్రక్ = శోభితమయిన, లలిత = మనోహరమైన, వాసనాభరము = పరిమళాతిశయమును, గంధరజోభరమున్ = పరిమళించుచున్న పూదూళియొక్క యతిశయమును, ధరింపుచున్ = పూనుచు, వలదెసగాలి = దక్షిణదిక్కుగాలి, రాగన్ = రాగా, చెలువల్ = స్త్రీలు, వడిన్ = విస్తారముగా, ఊర్పుట = నిట్టూర్పించుట, చిత్రతన్ = చిత్రరీతిచేత, ఒప్పెన్ = తగెను.

వ. అట్టి మహోత్కృష్టప్రభాభాసురంబగు సమయంబున॥

టీ॥ స్పష్టము.

చ. సరళముగా నయాజ్ఞవిధి-సంధిలమానమునందియుగ్రమా।
క్తంచనశాలిశీలిజడ-దాఁటయునల్లనగాధిరాజశే।
ఖరిభవమహాసికుంజములఁ-గన్నడునై జగృహాంబునీశిరం।
కరియుజనంబుగప్పు గతి-గాఁడనరించెఁదలంవిషంబుమఱన్॥

సీ॥ సురథునిన్ = మంచిరథములుగల. [అనఁగా గొప్ప రథికుఁడ వగు] నినన్ = నిన్ను. చెంది = పొంది, పవ = [దేవతలకు విరోధు లైన పెం గల] విరోధము. మానక = తీరఁగా. భక్తి = (దేవతలయందున్న ప్రేమ) గౌరవము. పరిణతిదగన్ = పరిపాకము పొందినట్లుగా, ఎరుఁగునుగదా ఓ స్వామి గదా. సంగ...నోద—సంగర = యుద్ధములు, హేల = ఇష్టముగ, మహా వినోద = గొప్ప వేడుకగల, మహేశా = గొప్పరాజవగు నో పరమేశ్వరా, శేషము సమము (ఇచట సురథుఁ డనునది ప్రథమార్థమున పద్యాంతమున గలదిగాను, ద్వితీయార్థమున పద్యద్వితీయమున గలదిగా నున్నది ఇందుకుఁ గారణము తెలియదు)

వ. రాజచూడామణీ మాయాజ్ఞాధారణాద్యాచరణంబు భవత్పురస్కారంబునం గాక సాంగంబు గానేరదు దురితవల్లీలోపఘ్నంబులగు విఘ్నంబుల నివారింప నపారంబగు నీపెన్నొము కృపారసంబొక్కటియె కోరెదను నిఖిలధర్మనిర్మాణ నిర్మల చిత్తవృత్తియగు నీ వెఱుఁగని యర్థంబు లేదనుటయు నమ్మాన్యుం డంగీకార తరంగితాంతరంగుండై యనుమతించెనంత.

టీ॥ రాజచూడామణీ = చంద్రశేఖరుఁడవగు నోశివా, మా = మాయొక్క, ఆజ్ఞా...చరణంబు- ఆజ్ఞా = సెలవుయొక్క, ధారణాది - నిర్వహించుట మొదలగు, ఆచరణంబు = రచన, భవత్పురస్కారంబునం గాక = నీపురస్కారమువలనఁగాక, సాంగంబుగానేరదు = పూర్తిగానేరదు, దురితవల్లీలోపఘ్నంబులగు = దోషములను తీఁగలను నాశనములగు, విఘ్నంబులు = అంతరాయములు. నివారింపన్ = పోఁగొట్టుటకు, నీపెన్నొము = నీ గొప్పనువగు, కృపారసంబు = దయారసము, ఒక్కటియె కోరెదను = ఒకటియే కోరుచుంటిని, నిఖిల...యగు- నిఖిలధర్మ = సమస్త ధర్మములయొక్క, నిర్మాణ = కల్గించుటయందు, నిర్మల = స్వచ్ఛమగు, చిత్తవృత్తియగు, మం

సీత ॥ సారంగ = లేడియొక్క. ఉత్తమ = శ్రేష్ఠమగు, స్త్రైక సితిక-సత్వ = సత్వస్వరూపమగు పరబ్రహ్మమునకు, ఐకరస్య = ప్రధాన సముగంటుచేత, ఆయిందు = ప్రసిద్ధమగు, సిద్ధిక్ = ఉన్నతమైన ఆత్మజ్ఞాధీశునకు. ఆర్య = పూజ్యులను, అధీశుడు = ఆత్మీయులగు నాశ్యామితులకు. అసంఖ్యల్ = యుద్ధములేనివారు, (అట్టి మాయాచేతగాని యుద్ధము సేయుంగని వాండ్రగు రాక్షసులు)

సీ. ఘనకుంతలతలమ్ము - లగును శైలతలంగు,
బిగువులు మెఱసి సుర - భీకృతి ప్ర
శస్తమ్ములను చాప - హస్తమ్ములను బట్టి,
సహింత రజము నాంఘ్రి - చక్రములను
విమలార్ధచంద్ర ఫా - లములను చల్లనిశేసు,
దరమణీజాలవి - స్ఫురణ వసరి
దరుల గోవిదుల పం - దిగలలో పలఁజొచ్చి,
యతుల మహాద్రుల - నరచఁజేంచి

గీ. మానవతులాటపఁగలపట్టి - ధానమునకు
దామసులగా మరతులు నా - రామునికట
సీమభీమప్రవలవిభంగ - భూములగుచు
వర్తిలిరి నుత్తిలుచు ప్రష్ట - వర్తనముల॥

టీ॥ ఘనకుంతలతలమ్ములు - ఘన = మేఘములవంటి, కుంతల = ముంగురుల యొక్క, తలమ్ములు = ప్రదేశములను, విశాలతదగు = వైశాల్యముచేత నొప్పునట్టి, పిఱుదులు = జఘనములను, మతి = బుద్ధియు, సురభీకృతి ప్రశస్తమ్ములను - సురభీకృతి = పరిమళింపఁజేయుటయందు, ప్రశస్తమ్ములగు = మేలైన. చాపహస్తమ్ములను - చాప = కలుచుప్రధానములగు, (శింశాపాగుంభ... ) హస్తమ్ములను = చేతులను. పట్టి = అవలంబించి, సహింత...

రస, ఒకటఁ=ఒక్కవైపున, పరఁగెఁ=ఒప్పెను, కనఁ=చూచుటకు, ఆశుగమాను=భద్రపదాను, బెళుకుగాను=మెఱుంగాను, కళుకు=కాంతిగల, కడకంటిగరిమ=నేత్రాంతములయొక్క యతిశయము మించఁ=హెచ్చఁగా, ఒకటఁ=ఒక్కవైపున, హారిణి=హారిణియనునప్సరస, ఒప్పెఁ=ఉండెను, అసమానలసనానమున్=సామాన్యము లేక ప్రకాశించుచున్నట్టి, గానములతానకులఁ=పాటలయొక్క తానములచేత, మించి=అతిశయించి, ఒకటఁ=ఒక వైపున, భ్రమరిక=భ్రమరిక యనునప్సరస. పొలిచెఁ=ప్రకాశించెను. పలునీటులన్=పెక్కువిలాసములును, చొకాటములన్=సొగసులును, తేటపడన్=స్పష్టమగునట్టి, పాటలన్=గానములచేత, మించి=అతిశయించి. ఒకటఁ=ఒక వైపున, వాసంతి=వాసంతియనునప్సరస, తనరెఁ=ఒప్పెను, ఇటుల=ఈప్రకారము, మునిని=మున్మునియొక్క, అతుల=సామ్యములేని, వృత్తిఁ=వ్యాపారముచేత, వర్తిల్=ప్రవర్తించునట్టి, తపోవనమునందుఁ=తపోవనమందు. ఆసవమ్ముల్=మద్యములు, అలుకన్=కోపముచేత, పట్టి=పట్టుకొని. చెరచికొనుచుఁ=చెడఁగొట్టుకొనుచు, అపుడు=ఆసమయమందు, దురాశన్=పెద్దఆశచేత, రమణులెల్లన్=స్త్రీలందఱును, వైశసమునన్=క్రూరకర్మముచేత, బాధించిరి=బాధచేసిరి.

సీత॥ కొప్పులను=వృక్షాగ్రములయందు, రంభ=అరఁటిచెట్టు, హారిణి=లేడి, భ్రమరిక=ఆడుతుమ్మెద, పాటలన్=కలిగొట్టుచెట్టునందు, వాసంతి=బండిగురివింద. ఇటుల=ఈప్రకారము, అమరఁ=ఒప్పునట్టి, యతుల=నియమముగలవారియొక్క, వృత్తిఁ=ప్రవర్తించుటచేత, ఆసవమ్ములు=ఆయుధములు, దురాశరమణులు=గుప్తరాక్షసశ్రేష్ఠులు, శేషముసమము.

చ. సుమహితచాపరోపగుణ-శోభిసుబాహుఁడుమారుఁడుంబరం

బములత నొప్పఁగాఁగవియఁ దరి బాలకరాజమాళిక।

న్నెమ్ములు నటింపఁగా నళి-పుంజము గ్రక్కిఁడియుంబకంబునం

గ్రమమున నభస్సనాత్త్ర్యతు నిగా నొసరించెను హృద్ధరోద్ధతిఁ॥

తా॥ సుమ...బాహుఁడు- సుమ=పుష్పములచేత, హిత=కూర్పఁబడి

న, చాప = ధనుస్సుచేతను, రోప = బాణముచేతను, గుణ = నారిచేతను శోభి = ప్రకాశించుచున్న, సు బాహుండు = మంచిభుజములుగల, మారుఁడు- మన్మథుఁడు, అంబరంబు = ఆకాశము, అమలతన్ = నిర్మలత్వముచేత, ఒప్పఁగన్ = ప్రకాశింపఁగా. కలియన్ = ఆక్రమించఁగా, అత్తరిన్ = ఆసమయమందు, బాలరాజమౌళి = బాలచంద్రకిరీటుఁడగు శివుఁడు, కన్నొసలు = ఫాలలోచనము, విచ్చఁగాన్ = కనఁగా, అంతఫుంజముగ్రక్కిడి = అగ్నికణసమూహమును వదలించుచుండఁగా, అంబకంబునన్ = కంటిచేత, క్రమమునన్ = వరుసగా, సుదుర్ధరోద్ధతిన్ = మిక్కిలి యసాధ్యముగాని యౌద్ధత్యముచేత, భస్మసాత్కృతుఁగాన్ = భస్మీకృతుఁడై చేయఁబడినవానిఁగా, ఒనరించెన్ = చేసెను.

సీత॥ సుమ...శోభి. సుమహిత = మిక్కిలిపూజితమగు, చాపరోపగుణశోభి = ధనుస్సుచేతను బాణములచేతను నారిచేతను బ్రకాశించుచున్న. సుబాహుండు = సుబాహుఁడనుపేరుగల. మారుఁడు = చంపువాఁడగురాక్షసుఁడు, అంబరంబు = ఆకాశము, బాలరాజమౌళి = పిల్లవాఁడగు రాజశ్రేష్ఠుఁడైన రామమూర్తి. అంబకంబునన్ = బాణముచేత

క॥ అపరిమితపావనార్చిః

ప్రపన్నమగుతదంబకంబు-పైన్ఁగుమారీ!

చపలాదేశవిలాసము!

లుపశమితములుగనొనర్చె-నుద్ధతిపేరన్ ॥

తా॥ అపరిమి...పన్నము. అపరిమిత = అమితములగు, పావన = పవిత్రములగు, అర్చిః = జ్వాలలుగల, ప్రపన్నము = కూడుకొనిన, తదంబము = ఆ యాశ్వావేత్రము, పైన్ = మన్మథుని సంహరించిన తరువాత, అగు = అయినట్టి, మారీచ.. విలాసములు- మారీచ = మారీచుఁడనుపేరుగల పలాశ = మాంసముఁదిను రాక్షసులకు, ఈశ = అధిపతియగువానియొక్క, విలాసములు = చేష్టలు, ఉద్ధతిమీరిన్ = ఔద్ధత్య మతిశయించునట్లుగా, ఉపశమితములుగన్ = శాంతిబొందునట్లు, ఒనర్చెన్ = చేసెను.

రాజితసదచ్యుతమనో।
రాజీవాంనుగతిమిూం-రాజిలుసరణిక్॥

టీ। రాజశిశుమాళి = బాలచంద్రశేఖరుఁడగు శంభుఁడు సన్మనిరాజాన్వితుఁడగుచుక్ = యోగ్యులగు మునిశ్రేష్ఠులతోఁ గూడినవాఁడౌచు అంత = అంతట. రమణీయ...నుగతి రమణీయ = మంచిదియగు కృపా = దయచేత. రాజిత = ప్రకాశింపఁజేయఁబడిన సత్ = యోగ్యమగు. అచ్యుత = విష్ణువుయొక్క మనోరాజీవ = హృత్పద్మముయొక్క. అనుగతి = అనుసరించుట. మిూరక్ = మిూఱునట్లు. రాజిలుసరణిక్ = ప్రకాశించురీతియందు.

సీత॥ రాజశిశుమాళి = రాజకుమారశ్రేష్ఠుఁడగు శ్రీరామమూర్తి. సన్మనిరాజాన్వితుఁడగుచుక్ = యోగ్యమునిశ్రేష్ఠుఁడగు విశ్వామిత్రునితోఁ గూడినవాఁడౌచు. అచ్యుత = జారనట్టి. సరణిక్ = త్రోవయందు.

మ॥ స్వనలసమాననేత్రపద-శాపహతాఖిలధైర్యవృత్తియై।
గావనములలోనహల్యబడి-వన్యద్రుషత్ప్రతిమ కృతిందగం।
గనురతిఁజూచి మేల్వొలయఁ-గామునిగోమలచిత్తవృత్తిగా।
నొనరిచికూర్చితద్విరచి-తోచితపూజసతండుగైకొనెక్॥

టీ॥ అతండు = ఆయీశ్వరుఁడు - స్వనలసన. స్వన = ధ్వనిచేతను, (అర్థధ్వనిచేతననుట) లసమాన = ఒప్పుచున్నయు, నేత్ర..వృత్తియై = నేత్ర - నాయకుఁడైనమన్మథునియొక్క. అపదశా = దుర్దశచేత. అపహత = కొట్టఁబడిన అఖిల = సమస్తమైన, ధైర్యవృత్తియై = ధైర్యవ్యాపారముగలదియైనదై వనములలోనక్ = అడవులలో. హల్యక్ = దుఃఖమునేలయందు, పడి - పడినదియై. వన్య...కృతిక్ - వన్య = వనమందలి. దృషత్ = రాతితో ప్రతిమ = సామ్యముగల అకృతిక్ = రూపముచేత- (రాతివలెనిశ్చేష్టయనుట) తగంగను = తగియుండునట్లుగా రతిక్ = రతీదేవిని. చూచి = వీక్షించి. మేల్వొలయక్ = ఉపకారమొప్పునట్లుగా. కా

